జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 7 జూలై 2026 | సంపుటి : 14 | సంచిక : 281 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:31 । సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 11:42 । చంద్రాస్తమయం: 11:30 తిథి: బహుళ సప్తమి ఉ. 8:43 వరకు, తదుపరి అష్టమి, నక్షత్రం: ఉత్తరాభాద్ర మ. 12:44 వరకు, తదుపరి రేవతి, యోగం: శోభ ఉ. 11:49 వరకు, తదుపరి అతిగండ, కరణం: బవ ఉ. 8:43 వరకు, తదుపరి బాలవ రా. 8:05 వరకు, తదుపరి కౌలవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# సొంత నిధులతో రోడ్డు.. సేవాభావానికి నిదర్శనం



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో ముందుకు వచ్చిన చేవెళ్ల మున్సిపాలిటీ పామేన వార్డు కౌన్సిలర్ ధవల్‌గారి గోపాల్‌రెడ్డి సేవాభావం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రహదారి సమస్యను గుర్తించి రూ. 25 లక్షల సొంత నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి పూనుకోవడం విశేషంగా నిలిచింది. సోమవారం రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల కోసం సొంత నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజా ప్రతినిధి అంటే ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలని, ఆ దిశగా గోపాల్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సేవాభావంతో పనిచేసే నాయకుల వల్లే గ్రామాలు, వార్డులు వేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. కౌన్సిలర్ ధవల్‌గారి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం సేవ చేస్తానన్నారు. రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పామేన వార్డును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగిస్తానని చెప్పారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలు, విద్యార్థులు, వాహనదారుల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.

# పట్టణ ప్రగతికి పెద్దపీట..

## రైతు సంక్షేమానికి భరోసా



చేవెళ్లలో రూ. 18.57 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

డీఏపీ కొరత లేకుండా చర్యలు..

రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

# బీజేపీకి బిగ్ సవాల్



రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదగడంలో ఇబ్బందులు

పార్టీ పుంజుకున్నట్టు కనిపిస్తున్నా...

ఎన్నికల నాటికి చతికిల పడుతున్న వైనం

నితిన్‌నబీన్ పర్యటనలో బయటపడిన క్రమశిక్షణారాహిత్యం, సమన్వయలేమి

హైదరాబాద్: 'రాష్ట్రంలో బీజేపీకి మరో శత్రువు లేదు. పార్టీలోనే ఒకరికి ఒకరు శత్రువులు ఉన్నారు. ఇదే పెద్ద సమస్య. ప్రధానమైన ఈ సమస్యను అధిగమిస్తే అన్నీ అవే సర్దుకుంటాయి. పార్టీ అధికారంలోకి రావడం ఖాయం'అని రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ అభయ్ పాటిల్ ఇటీవలి సమావేశంలో వ్యాఖ్యానించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో అధినాయకత్వం చేసిన సీరియస్ హెచ్చరికలను రాష్ట్ర నేతలు సీరియస్‌గా తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు రాష్ట్ర బీజేపీలో హాట్‌టాపిక్‌గా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర బీజేపీ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. రెండున్నరేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో వెనుకడుగుపై నిర్దిష్ట కార్యాచరణ రూపకల్పనలో రాష్ట్ర బీజేపీ విఫలమవుతున్నట్టుగా విమర్శలు వినిపిస్తున్నా యి. గత బీఆర్‌ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలను ఎండగట్టే విషయంలో ఎలాంటి వ్యూహాలు అనుసరించాలనే దానిపైనా స్పష్టత కొరవడిందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. దాదాపు 40 రోజుల వ్యవధిలోనే బీజేపీకి చెందిన అగ్ర నాయకత్వ త్రయం తెలంగాణలో పర్యటించింది. మే 10న సికింద్రాబద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో ప్రధాని మోదీ, జూన్ 12న కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జూన్ 28--30 తేదీల మధ్య బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబిన్ పర్యటించారు. రాష్ట్ర పర్యటనల విషయంలో బీజేపీ జాతీయ నాయకత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నా.. రాష్ట్ర బీజేపీ మొక్కుబడిగా అప్పుడప్పుడు క్షేత్రస్థాయి పోరాటాలు తప్ప ఓ స్పష్టమైన దీర్ఘకాలిక కార్యాచరణతో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయడంలో వెనుకడుగు తప్పడం లేదంటున్నారు. తెలంగాణలో పార్టీ పూర్తిస్థాయిలో పుంజుకొని, ప్రజల ఆదరణతో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదిగే విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడు దశాబ్దాలుగా పార్టీ పుంజుకోవడం మళ్లీ ఎన్నికల ముందు చతికిలబడడం ఓ ప్రహసనంగా మారడంతో అధినాయకత్వం తలపట్టుకుంటోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌నబిన్ మూడురోజుల పర్యటన సందర్భంగా రాష్ట్ర పార్టీలో నేతలు గ్రూపులుగా విడిపోవడం, సమన్వయ లేమి సమస్యలుండడాన్ని సహించబోమని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యనేతలు మొదలు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు గ్రూపులుగా విడిపోవడం, పార్టీ ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరించడంపై పద్ధతి మార్చుకోవాలని మందలించినట్టు తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రూపులను టాలరేట్ చేసే పరిస్థితి లేదని నితిన్‌నబిన్ స్పష్టం చేశారు. పార్టీ ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరిస్తే ఎంత పెద్ద నేతనైనా ఉపక్షించే పరిస్థితి లేదని గట్టి వార్నింగే ఇచ్చారు. తాజాగా జరిగిన రాష్ట్ర కార్యవర్గభేటీలో పదేళ్లలో తృణముల్ కాంగ్రెస్ పాలనలో పశ్చిమబెంగాల్‌లో బీజేపీ కార్యకర్తలు ఎంతటి పీడన, అణచివేత, హత్యలు, అత్యాచారాలకు గురయ్యారో ఆ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా పనిచేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ వివరించారు. అక్కడ తృణమూల్ అరాచకాలను ఎదుర్కోవడంతోపాటు, 15 వేల మంది కార్యకర్తలు తప్పుడు కేసులతో జైళ్లకు వెళ్లినా వెనుకడుగు వేయకుండా పోరాడారని, అలాంటి నిబద్ధత, కచ్చితంగా ఫలితాలు సాధించాలనే కసి రాష్ట్ర పార్టీలో ఎందుకు కరువైందని ప్రశ్నించారు. రాష్ట్ర పదాధికారులు, కార్యవర్గసభ్యుల్లో ఎవరు పని చేస్తున్నారు? ఎవరు టైంపాస్ చేస్తున్నారో అధిష్టానం దగ్గర పూర్తి సమాచారం ఉందని బన్సల్ హెచ్చరిచ్చినట్టు తెలిసింది. బెంగాల్‌లో కార్యకర్తల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోలీసు కేసులకు సైతం వెరవకుండా రాజీలేని పోరాటానికి సిద్ధం కావాలని దిశానిర్దేశం

## భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ కార్యాలయంలో
# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు





శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అధ్యక్షుడు మార్నెని ఫణీంద్ర, ఉప్పల్ బిజెపి నాయకులు ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ గౌడ్

ఉప్పల్, జులై 6,(ప్రజాజ్యోతి): భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహోన్నత జాతీయవాది, గొప్ప విద్యావేత్త, దేశభక్తుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా, ఉప్పల్ బీజేపీ డివిజన్ కార్యాలయంలో వారి చిత్రపటానికి ఘనంగా పూలమాల వేసి నివాళులర్పించిన కార్యక్రమం, ఉప్పల్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించగా బీజేపీ సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసారు . ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్, ఉపాధ్యక్షులు కోనేటి అంజిరెడ్డి, సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మాచారి,షామీర్పేట్ హనుమంత్ రెడ్డి,ఈగ లక్ష్మణ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరేందర్,యువ మోర్చా అధ్యక్షులు ఆడెపు రమేష్,దళిత మోర్చా అధ్యక్షులు భాజా జయరాం,గిరిజన మోర్చా అధ్యక్షులు బానోత్ రాజు నాయక్,వెంకట్ సాయి ముదిరాజ్,నరసింహ గౌడ్, గురువయ్య, మమత, నిశాంత్ బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను స్మరించుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఫుల్ డివిజన్ అధ్యక్షులు మారనేని పనింద్ర హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## బొట్టు, బొట్టు నీరు అంతిమంగా నదిగా మారినట్టు, చిన్న ఉద్యోగంతో
# మొదలైనా మీరు అంతిమంగా ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

యువతకు ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పనలో "కేఎం. పాండు మెమోరియల్ వోకేషనల్ జూనియర్ కళాశాల" చేస్తున్న సేవలు అభినందనీయం.



**కుత్బుల్లాపూర్ జులై 6(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్‌పల్లిలో ఉన్న "కేఎం. పాండు మెమోరియల్ వోకేషనల్ జూనియర్ కళాశాల" వేదికగా ఇంటర్మీడియట్ వోకేషనల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ బొట్టు, బొట్టు నీరు అంతిమంగా నదిగా మారినట్టు, చిన్న ఉద్యోగంతో మొదలైనా మీరు అంతిమంగా ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి.నిరుపేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్థాపించబడిన కేఎం. పాండు మెమోరియల్ వోకేషనల్ జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ, జాబ్ మేళాల ద్వారా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. ప్రభుత్వ వోకేషనల్ విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న జేఈటీఎల్, ఏవీ రావు పవనపుత్ర ఎంటర్‌ప్రైజెస్ తో పాటు ఈ కార్యక్రమానికి సహకరించిన అన్ని సంస్థలు, దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన యువత పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు యువత భవిష్యత్తుకు బలమైన పునాదిని, మనోధైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 30 కంపెనీలు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయడం జరిగింది. అనంతరం ఎం.ఎస్.ఎన్ ల్యాబొరేటరీస్ లో నియామకం అయిన నలుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ కుషాన్, ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రటరీ జోష్నా, ఆర్డిఎస్ఐఈ ఏడి ఉషేంద్ర, కుత్బుల్లాపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, మల్కాజ్గిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా, కూకట్పల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, దాతలు బి. సాయి కుమార్, ఏవి.రావు, వెలుగు ట్రస్ట్ ఫౌండర్ నారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు ఎలుగారి సత్యనారాయణ, భరత్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, సగ్గడి పద్మారావు, నాయకులు సగ్గిడి శ్రీనివాస్, నాయి కోటి శ్యామ్, అధ్యాపకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న
# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 6(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 273వ డివిజన్ నిజాంపేట్ పరిధిలోని కొలన్ నారాయణ రెడ్డి కాలనీలో సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, వారు వెంటనే స్పందించి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.65 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయించి, వాటి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు ఆయనకు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాలనీలోని పలు రోడ్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి , ప్రజలు సూచించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అవసరమైన అభివృద్ధి పనులను త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కోట మురళి, బాచుపల్లి అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, మౌళేశ్వర్ రావు, ఇందిరా కడియాల, అసోసియేషన్ సభ్యులు రమణ రెడ్డి, చిర్ర శ్రీనివాస్ రెడ్డి, జె. నాగి రెడ్డి, కొలన్ మాణిక్ రెడ్డి, కొలన్ వెంకట్ రెడ్డి, నాగేశ్వర్ రావు, సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, వర్మ రాజు, మామిడ్ల శ్రీనివాస్, గిరిధార్, సత్య ప్రసాద్, విజయ్, జైపాల్ రెడ్డి, కోటి

# కాలనీలు, మురికివాడల్లో తాగునీటి సరఫరా మెరుగుపర్చాలి

అధికారులకు సూచించిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



కూకట్ పల్లి, జూలై 06 (ప్రజా జ్యోతి) :దకూకట్‌పల్లి నియోజకవర్గంలోని కాలనీలతో పాటు మురికివాడల్లో కూడా తాగునీటి సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా సక్రమంగా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేపీహెచ్‌బీ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) హరిశంకర్‌ను కలిసి పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ పరిధిలోని సఫ్దర్ నగర్, దీన్ దయాళ్ నగర్, మోతీనగర్, 15వ ఫేజ్ ప్రాంతాల్లో కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ల నిర్మాణ పనులు చేపట్టాలని, అలాగే మోతీనగర్‌లో కొత్త నీటి నిల్వ సంపు నిర్మించాలని బండి రమేష్ సూచించారు. దీంతో పాటు మురికివాడల్లో నివసించే ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన 20 వేల లీటర్ల ఉచిత తాగునీటి సరఫరా సమర్థవంతంగా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న బండి రమేష్, ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ మేనేజర్లు త్రినాథరావు, చంద్రశేఖర్, లక్ష్మయ్యతో పాటు తూము వేణు, సతీష్ రెడ్డి, కృష్ణ రాజ్‌పుత్, రాజేష్, మైఖేల్, ఫణి కుమార్, రజిత, వనజ, మాధవి తదితర అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి: ఎమ్మెల్యే శ్రీగణేష్

వర్థంతి సందర్భంగా పికెట్‌లోని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి



**బోయిన్ పల్లి, జూలై 06.(ప్రజా జ్యోతి):** భారత మాజీ ఉపప్రధాని, నవభారత నిర్మాత, నిరుపేదలు మరియు వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, దేశ రాజకీయాలు, సామాజిక సేవా రంగాల్లో బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు.కేంద్ర మంత్రిగా, దేశ ఉపప్రధానిగా బాబూ జగ్జీవన్ రామ్ నిర్వహించిన బాధ్యతలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవానికి శ్రీకారం చుట్టి దేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా నడిపించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.బాబూ జగ్జీవన్ రామ్ జీవితం, ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.

# ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో యోగ కేంద్రం ప్రారంభం



**బోయిన్ పల్లి,జూలై 6.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన యోగ కేంద్రంలో సోమవారం యోగ సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దం నరసింహ యాదవ్ స్వయంగా పాల్గొని యోగాసనాలు చేశారు.ప్రముఖ యోగా గురువు మల్లికార్జున గురూజీ ఆధ్వర్యంలో జరిగిన యోగ శిక్షణలో యోగ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించుకోవడానికి ప్రతిరోజూ యోగ సాధన చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగ ఎంతో అవసరమని అన్నారు. మంగళవారం నుండి ప్రతిరోజూ ఉదయం 5:30 గంటలకు ఈ యోగ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలు, యువత, వృద్ధులు సహా ప్రతి ఒక్కరూ ఈ ఉచిత యోగ శిక్షణలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని ఆయన ఆహ్వానించారు.

# దుండిగల్ సర్కిల్, శంబిపూర్‌లో పారిశుద్ధ్య సమస్యల పర్యవేక్షించిన డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్



**కుత్బుల్లాపూర్ జులై 6(ప్రజా జ్యోతి )** దుండిగల్ సర్కిల్ పరిధిలోని శంబిపూర్ గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలపై సిఎంసి కమిషనర్ చేపట్టిన 'వన్ డే – వన్ వార్డ్' కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను , దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పరిష్కరించారు.ఈ పర్యటనలో భాగంగా రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి, పరిసరాలను శుభ్రపరిచారు. జీవీపీ గుర్తించి పూర్తిగా తొలగించినారు, ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్థానికులకు పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు.ప్రజలకు కీలక సూచనలు: లి ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటోలు అందుబాటులో ఉన్నందున, తడి మరియు పొడి చెత్తను ఆటోలలోనే వేయాలని కోరారు. లి రోడ్ల పక్కన ఎవరైనా చెత్త వేస్తే కఠినమైన జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

లి అంతేకాకుండా, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు, రోడ్డు స్వీపింగ్ (శుభ్రత) పనులను అధికారుల సమక్షంలో నిశితంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# హబ్సిగూడలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి

పూలమాల వేసి నివాళులర్పించిన డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్,జులై 6, (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక అసమానతలపై పోరాడిన ధీరుడు, దళితోద్ధారకుడు, భారత మాజీ ఉప ప్రధాని దివంగత బాబూ జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి ని హబ్సీగూడలో ఘనంగా నిర్వహించారు. హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డివిజన్ దళిత, బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన బాబు జగ్జీవన్ ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషిని కొనియాడారు, అనంతరం, హబ్సీగూడ సిగ్నల్ వద్ద ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, రామాలయం చైర్మన్ చింతల బాబురావు, నాయకులు మురళీ కృష్ణ ముదిరాజ్, గుండు రాజన్న రాజు నాయక్, గంగా యాదవ్, లక్ష్మీ నారాయణ, నర్సింగ్ రావు, ధర్మ రాజు, సాయి కుమార్, సుమన్ నాయక్, కె శివ, మహమూద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా శిరీష సత్తూరు నియామకం



**కూకట్ పల్లి, జూలై 06 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా శిరీష సత్తూరు నియామకం అయింది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ కి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డికి, అలాగే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శిరీష సత్తూరు మాట్లాడుతూ ఈ బాధ్యతను నాకు అప్పగించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, నా రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్త, మిత్రుడు, శ్రేయోభిలాషి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే నా రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకాలు అని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. నాపై విశ్వాసం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇస్తున్నాను.

# యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రధానోత్సవం

కూకట్‌పల్లికి చెందిన వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి డాక్టరేట్ ప్రదానం



**కూకట్ పల్లి, జూలై 06 (ప్రజా జ్యోతి) :** పాండిచ్చేరిలోని కమ్మన్ కళాక్షేత్రంలో నిర్వహించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవంలో, హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి డాక్టరేట్ ప్రదానం చేశారు. గత 35 సంవత్సరాలుగా ప్రజా, రాజకీయ రంగాల్లో నిరంతరం ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కరోనా, స్వైన్ ఫ్లూ వంటి మహమ్మారులు, హుద్‌హుద్, తిత్లీ వంటి తుఫాన్లు, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలిచారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాల్లో బాధితులకు అత్యవసర సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వ్యాపార రంగంలోనూ నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అందుబాటు ధరల్లో గృహాలను నిర్మించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. ప్రజాసేవ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవా తపనను గుర్తించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ సంస్థ మందలపు సాయిబాబు చౌదరి ని డాక్టరేట్‌తో సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవనే జీవిత ధ్యేయంగా కొనసాగిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కి ఈ గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో సముచితమని కొనియాడుతూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అరాంగర్ లో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 06 (ప్రజా జ్యోతి)** అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ గవర్ధంతి సందర్భంగా సోమవారం ఆరంఘర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. దేశానికి, ముఖ్యంగా దళిత, అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన విశేషమైన సేవలను కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనించడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్వాంటమ్ ఎనర్జీ-హీరో ఫిన్కార్ప్ భాగస్వామ్యం

ఎలక్ట్రిక్ స్కూటర్ల కొనుగోలు మరింత సులభం

**హైదరాబాద్, జూలై 06 (ప్రజా జ్యోతి) :** ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీ సంస్థ క్వాంటం ఎనర్జీ, ప్రముఖ ఎన్.బి.ఎఫ్.సి హీరో ఫిన్ కార్ప్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు క్వాంటమ్ ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్ చక్రవర్తి చుక్కపల్లి సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హీరో ఫిన్కార్ప్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అభిమన్యు ముంజల్ తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందంతో కస్టమర్లకు తక్షణ ఈఎంఐ గణన, పూర్తిగా డిజిటల్ లోన్ ప్రాసెస్, సరసమైన వడ్డీ రేట్లు, సౌకర్యవంతమైన రీపేమెంట్ ఎంపికలతో ఎలక్ట్రిక్ స్కూటర్ల కొనుగోలు మరింత సులభతరం కానుందని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఎలక్ట్రిక్ మొబిలిటీని మరింత మందికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. వేగవంతమైన, పారదర్శక ఫైనాన్సింగ్ ద్వారా మరింత మంది భారతీయులు ఎలక్ట్రిక్ వాహనాలను స్వీకరించేందుకు ఇది దోహద పడుతుందని పేర్కొన్నారు.

# కేర్‌లో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం



**హైదరాబాద్, జూలై 06 (ప్రజా జ్యోతి) :** రొమ్ములో గడ్డ అనుమానంతో పరీక్షలకు వచ్చిన 59 ఏళ్ల మహిళలో కేర్ హాస్పిటల్స్ వైద్యులు ప్రైమరీ హైపర్ పారా థైరాయిడిజం అనే అరుదైన హార్మోన్ వ్యాధిని గుర్తించి విజయవంతంగా చికిత్స అందించినట్లు కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభినవ్ జోషి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ సర్జికల్ ఎండోక్రైనాలజిస్ట్ డా.సంగీతా ఝా తోకలసి ఆయన మాట్లాడుతూ మామోగ్రామ్‌లో రొమ్ము సాధారణంగా ఉన్నప్పటికీ, మూడో పక్కటెముక వద్ద బ్రౌన్ ట్యూమర్‌ను గుర్తించి తదుపరి పరీక్షల్లో ఎడమ దిగువ పారాథైరాయిడ్ గ్రంథిలో అడెనోమా ఉన్నట్లు నిర్ధారించినట్లు చెప్పారు. అనంతరం శస్త్రచికిత్స ద్వారా గ్రంథిని తొలగించగా మహిళ కోలుకున్నట్లు చెప్పారు. ప్రైమరీ హైపర్ పారా థైరాయిడిజం చాలాసార్లు లక్షణాలు లేకుండానే ఉండే 'సైలెంట్ డిసీజ్' అని, ముందస్తు నిర్ధారణతో తీవ్రమైన ఎముక సమస్యలను నివారించవచ్చని తెలిపారు. రేడియాలజీ, ఎండోక్రైనాలజీ, సర్జరీ, ల్యాబ్ విభాగాల సమన్వయంతో వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స అందించామని చెప్పారు.

# సర్ ప్రక్రియను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

ఓటర్లకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, జూలై 06 (ప్రజా జ్యోతి) :** ఎస్.ఐ.ఆర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్‌లో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సర్ ప్రక్రియను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అని అధికారులు, బీఎల్‌వోలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి సహకారం అందించాలని స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి నగర్ బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, సాగర్, విష్ణు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇస్తున్నాను.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్ కు వ్యతిరేకంగా పోరాడుదాం..

షాద్నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి (మంగళవారం ) వినతి పత్రం అందజేత.

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ.

పార్టీలకతీతంగా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు హాజరు కావాలి



**కొత్తూర్ జులై 06 (ప్రజా జ్యోతి)**సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ కోరారు. షాద్నగర్ చౌరస్తా లో నేడు ఉదయం 11 గంటలకు అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కు మద్దతు ప్రకటించిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర రాష్ట్ర నాయకుడు రాంబాల్ నాయక్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు,యువకులు, పార్టీలకతీతంగా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు పాల్గొని రైతులకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సూరారం అంబేద్కర్ భవన్‌లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ఘనంగా.. నివాళులర్పించిన మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు



**కుత్బుల్లాపూర్ జులై 6(ప్రజా జ్యోతి )** సూరారం డివిజన్ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్నె రాజు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయ నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ భాస్కర్ రెడ్డి , అమర్ బాబు , అశోక్ , జేమ్స్ , జాన్ , బాలస్వామి , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్ల గ్రామపంచాయతీని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎల్పిఓ వరలక్ష్మి

కార్యాలయంలో రికార్డుల నిర్వహణ,ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక సదుపాయాలను పరిశీలన

డిఎల్పిఓ వరలక్ష్మిని శాలువాతో సన్మానించిన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్



**కొత్తూర్ జులై 06 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామపంచాయతీలో సోమవారం జిల్లా పంచాయతీ అధికారి (డీఎల్‌పీఓ) ఆకస్మికంగా పర్యటించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ,ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు,మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును వారు తనిఖీ చేశారు. కార్యాలయానికి విచ్చేసిన డీఎల్పిఓ వరలక్ష్మి శాలువాతో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కార్యాలయంలో రికార్డుల నిర్వహణ,ప్రభుత్వ పథకాల అమలు,మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, పరిశుభ్రత,తరగతి గదుల నిర్వహణను,మధ్యాహ్న భోజనం నాణ్యతను,వంటశాల పరిశుభ్రతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్,ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి,వార్డు సభ్యులు కే వేదాంత చారి, అర్బాస్,ఆర్ రాములు,కె మైబుజ్జి,మంద మాధవి,కాటం రమాదేవి,డీలర్ రాజేందర్ రెడ్డి, దేశాల జైపాల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ




చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి): ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఊరంట ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించాలని, అదే రోజు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. గత 32 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నిరంతర పోరాటం చేసి 9 శాతం వర్గీకరణ సాధించడంలో మందకృష్ణ మాదిగ కీలక పాత్ర పోషించారని అన్నారు. వర్గీకరణ ద్వారా లభిస్తున్న అవకాశాలను వినియోగించుకుని మాదిగ యువత ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు, ఆర్థిక--సామాజిక రంగాల్లో మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు చేవెళ్ల మల్లికార్జున్, గొల్లపల్లి అధ్యక్షుడు వెంకటేష్, గుండాల అధ్యక్షుడు మల్లేష్, దామరగిద్ద అధ్యక్షుడు చందు, అల్లవాడ అధ్యక్షుడు విజయ్, నాయకులు శివ, శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుక నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు



ఉప్పల్,జులై 6,(ప్రజాజ్యోతి) సామాజిక సమానత్వానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్‌కు చిలకనగర్‌లో ఘన నివాళులు మాజీ ఉప ప్రధాని, భారత రాజకీయాల్లో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చిలకనగర్ ఇందిరా గాంధీ విగ్రహం సమీపంలో షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు ఎర్ర యాదగిరి ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంటరానితనం నిర్మూలన, సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన విశిష్ట సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షెడ్యూల్ కులాల సేవా సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులర్పించారు.

# అఖండ భారతం కోసం ఆత్మబలిదానం చేసిన జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

## బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్





**కూకట్ పల్లి, జూలై 06 (ప్రజా జ్యోతి)** : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని విజేత కళాశాల సమావేశ మందిరంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా యువతలో దేశభక్తి, జాతీయ చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మేర యువ భారత్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో జన్మించిన ప్రముఖ విద్యావేత్త, జాతీయవాది, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులని తెలిపారు. దేశ సమైక్యత, అఖండ భారత నిర్మాణం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని, దేశ సమగ్రత కోసం ఆత్మబలిదానం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. జమ్మూ--కాశ్మీర్ భారతదేశంలో పూర్తిగా విలీనం కావాలని ఆకాంక్షిస్తూ "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు" అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు దేశ సమైక్యతకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. కేవలం 33 సంవత్సరాల వయస్సులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించి విద్యారంగంలో విశిష్ట సేవలు అందించారని, విద్య, క్రమశిక్షణ, జాతీయతకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని తెలిపారు. యువత ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి దేశాభివృద్ధి, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విజేత కళాశాల డీన్ నూకరాజు, ప్రిన్సిపాల్ కాత్యాయని, యువ నాయకులు పరశు రాం, రేవంత్, కృష్ణ, వెంకటేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది

## బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అమడపురం రణధీర్ గౌడ్

## కొత్తూరులో ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు



**కొత్తూర్ జులై 06 (ప్రజా జ్యోతి)** శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిదని బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అమడపురం రణధీర్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంత రూపకర్త గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అమడపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తూరు మున్సిపాలిటీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధ్యక్షుడు రణధీర్ గౌడ్ మాట్లాడుతూ..దేశ సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని ఆర్టికల్‌ 370 వ్యవస్థను వ్యతిరేకిస్తూ "ఒక దేశంలో రెండు విధానాలు, రెండు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదు" అనే నినాదంతో ప్రచారం చేశారని,ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్,నాగనీ సురేందర్,ఉపాధ్యక్షులు వడ్ల ప్రభాకర్,ఏనుగు విజయభాస్కర్ రెడ్డి,యువమోర్చా మున్సిపాలిటీ అధ్యక్షులు మైలారం శ్రీశైలం,ఏనుగు రాఘవేందర్ రెడ్డి,కొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి గొడుగు గణేష్,వనం శ్రీను,బిజెపి నాయకులు గట్టు శివలింగం,బిజెపి సీనియర్ నాయకులు పిట్టల శేఖర్,శ్రీశైలఅప్ప,అరవింద్,మిత్ర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అభివృద్ధి చూసి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలే సీఎం బొమ్మ పెట్టుకుంటున్నారు

## అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు

## ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్, జులై 6,(ప్రజాజ్యోతి)**: సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో అభివృద్ధి అంటేనే రేవంత్‌రెడ్డి,రేవంత్‌రెడ్డి అంటేనే అభివృద్ధిగా మారిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలే సీఎం రేవంత్‌రెడ్డి బొమ్మను పెట్టుకుంటున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందక రాష్ట్ర ప్రజలే కాకుండా ఆ పార్టీ ఎమ్మెల్యేలే ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగంరెడ్డి ఆధ్వర్యంలో ఇదే డివిజన్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు కొల్లూరి ఉషారాణి, గవ్వల సంతోష్ కుమార్, తదితరులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరమేశ్వర్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఉప్పల్ నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప్పల్, కాప్రా చెరువుల అభివృద్ధికి కోట్ల నిధులు మంజూరయినట్టుగా తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. కానీ, ఏ ఒక చెరువు లో తట్టెడు మట్టి తీయకుండానే మంజూరైన నిధులను మేసిన ఘనత బీఆర్ఎస్ పాలకులకే దక్కుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ఇదే నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు సుమారు రూ.150 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించినట్టు గా చెప్పారు. ఇప్పుడు ఏ చెరువులో చూసినా అభివృద్ధి, సుందరీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు,బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల మధ్య ఉన్న తేడా ఇదేననే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి ఉషారాణి,గవ్వల సంతోష్,చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ వారి మద్దతు దారులు రేణుక,సంధ్య, శ్రీలత, భార్గవి, భవాని, కుమారి, మౌనిక, గురురాజ్, చందు, శ్యామ్, దుర్గ ప్రసాద్, విట్టల్, నర్సింగ్,విమల్, ముఖేష్ యాదవ్, అభిలాష్ యాదవ్, శివ, సందీప్ యాదవ్, అఖిల్ యాదవ్, బన్నీ, పాండు, చరణ్ , అజయ్, భాను, ధీరజ్,అఖిల్, ప్రకాష్,శివ రామ్, ఇతరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరటం జరిగినది ఈ కార్యక్రమానికి బీరప్ప గడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బజారు జగన్నాథ్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి, చిలకనగర్ డివిజన్ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు, కంది శ్రవణ్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేశ్వరి, ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, మంచాల రఘు ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పస్తం శ్రీరాములు సందీప్,బొట్టు రాజేష్,అమర్ ఇస్రాద్,తూర్పాటి జంగయ్య నారోజు రాధాకృష్ణ,అమర్,ఎడ్ల అంజయ్య,పస్తం శ్రవణ్, జహంగీర్,శోభా రెడ్డి,జ్యోతి రంగమ్మ,సత్యం,సోనుగౌడ్, బీఎం కిరణ్, దుర్గా,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు ముఖర్జీ ఆశయాలే స్ఫూర్తి

## మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి):** బిజెపి ఆధ్వర్యంలో డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ.. దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశభక్తి, జాతీయతకు ప్రతీకగా నిలిచిన ఆయన ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో ముఖర్జీ జ్ఞాపకార్థం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, మాణిక్య రెడ్డి, కుంచం శ్రీనివాస్, జయశంకర్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, జనరల్ సెక్రటరీ పత్తి సత్యనారాయణ, చేగురి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిసరి శ్రీకాంత్ రెడ్డి, శివకుమార్ గౌడ్, నాగరాజు గౌడ్, కరకే సత్యనారాయణ, అభిషేక్ రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, గణేష్, జైసింహా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పాగా వెంకటేష్, అత్తెల్లి శేఖర్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, మాల నరేష్, భరత్, కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎర్ర గోవర్ధన్, కృష్ణారెడ్డి, పి. సంజీవరెడ్డి, పి. రఘువర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణమోహన్, శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

## ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం

## ప్రగతి నగర్ వన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు



**కూకట్ పల్లి, జూలై 06 (ప్రజా జ్యోతి)** :ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రగతి నగర్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ప్రగతి నగర్ లో బూతులు 604,605,606 లలో జరుగుతున్న ఓటరు జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, బి ఎల్ ఓ లు సరిత, అరుంధతి, సునీత, బిల్ కలెక్టర్ రమేష్ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నుండి ఫారం-6 స్వీకరించి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని బి ఎల్ ఓ కి సూచించారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత మనందరిపై ఉందని, ఎస్ ఆర్ ఐ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. అడ్రస్ మార్పు, కరెక్షన్ల కోసం ప్రజలు ఫారం-6, 7, 8 లను తమకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ఎంతో ముఖ్యమని, ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును ను శాలువాతో ఘనంగా సత్కారం

## బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్‌రెడ్డి



**ఉప్పల్, జులై 6,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ వీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు, అలాగే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు అనంతరం సివిల్ సప్లై హమాలీ సంఘం నాయకుల కు 18 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు, హమాలి సంఘం నాయకులతో కార్యకర్తలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న పంగ మహేందర్‌రెడ్డి, హమాలీ కార్మికుల సేవలను కొనియాడారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులనుఅభినందించారు
ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

## మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**బషీరాబాద్ జూలై 6 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శంకర కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్యుల సలహాలు అందించినట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ ఉచిత వైద్య సేవలు పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 7845878432,9789645361





# రూ.338 కోట్లతో ఏడు ఫోర్‌లేన్ రహదారులకు నేడు శంకుస్థాపన

## ఎల్బీనగర్--ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 06(ప్రజాజ్యోతి)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేస్తోంది. రూ.338 కోట్ల వ్యయంతో హైబ్రిడ్ అన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) విధానంలో చేపట్టనున్న ఏడు ఆధునిక నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన జరగనుంది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉదయం 10.30 గంటలకు ఈ పనులను ప్రారంభించనున్నారు.శంకుస్థాపన కార్యక్రమానికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఆర్‌డీసీ) చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రాజెక్టులో భాగంగా హయత్‌నగర్, తుర్కయాంజాల్, తొర్రూరు,పెద్ద అంబర్‌పేట్, కుంట్లూరు,అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్, కోహెడ,పసుమాముల, తారామతిపేట, మంగళపల్లి,మంచాల్, రంగాపూర్, చీదేడ్, దాత్పల్లి,మాల్ తదితర ప్రాంతాల్లో ఆధునిక ప్రమాణాలతో నాలుగు లైన్ల రహదారులు నిర్మించనున్నారు. రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్,అవసరమైన డ్రైనేజీ,భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఇతర మౌలిక సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.ఏడు కీలక రహదారి పనులుఈ ప్రాజెక్టు కింద చేపట్టనున్న ప్రధాన రహదారి పనులు ఇవీ.హయత్‌నగర్--తొర్రూరు--కోహెడ--అనాజ్‌పూర్ వరకు,అనాజ్‌పూర్--అబ్దుల్లాపూర్‌మెట్--బండరావిర్యాల వరకు,హయత్‌నగర్--కుంట్లూరు--పసుమాముల--తారామతిపేట వరకు,సాగర్ రోడ్డు--ఇంజాపూర్--తొర్రూరు--బ్రాహ్మణపల్లి--రాగన్నగూడ వరకు,సాగర్ రోడ్డు--ఇంజాపూర్--హయత్‌నగర్ వరకు,పెద్ద అంబర్‌పేట్--మంగళపల్లి వరకు,ఇబ్రహీంపట్నం--మంచాల్--రంగాపూర్--చీదేడ్--దాత్పల్లి--మాల్ వరకు,ట్రాఫిక్ సమస్యలకు ఉపశమనం:హయత్‌నగర్, ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో గత కొన్నేళ్లుగా జనాభా పెరుగుదలతో పాటు వాహనాల రద్దీ కూడా గణనీయంగా పెరిగింది.ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి అనుసంధానంగా ఉన్న ఈ ప్రాంతాల్లో ప్రతిరోజూ భారీగా ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. కొత్తగా నిర్మించనున్న నాలుగు లైన్ల రహదారులు అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రయాణ సమయం తగ్గనుంది.గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి అనుసంధానం ఏర్పడి




వ్యవసాయ, పారిశ్రామిక,వాణిజ్య రంగాలకు కూడా ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.ప్రాంతీయ అభివృద్ధికి ఊతం,ఈ రహదారి ప్రాజెక్టుల ద్వారా నగర శివారు ప్రాంతాలతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభించనున్నాయి. పారిశ్రామిక సంస్థలు, విద్యాసంస్థలు, నివాస కాలనీలకు అనుసంధానం మెరుగుపడటంతో ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

# జీవో 641ను తక్షణమే రద్దు చేయాలి

## అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన

## సర్పంచులు బాసు నాయక్, గోవింద నాయక్,శాంతి విష్ణు నాయక్

## దంపింగ్ యార్డ్‌తో పర్యావరణానికి ముప్పు: అధికారులకు వివరించిన సర్పంచులు

**కొత్తూర్ జూలై 06 (ప్రజా జ్యోతి)** జీవో 641 తక్షణమే రద్దు చేయాలని సర్పంచులు బాసు నాయక్, గోవింద నాయక్,శాంతి విష్ణు నాయక్ అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిపాదించిన దంపింగ్ యార్డ్ ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సిద్ధాపూర్ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్,వై.యం.తాండ సర్పంచ్ గోవింద్ నాయక్,కోడిచర్ల తాండ సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్,సిద్ధాపూర్ ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య,వార్డు సభ్యులు కోమరబెండ మహిపాల్, జాఫర్ తదితరులు కలిసి అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం జూలై 02, 2026 తేదీన జారీ చేసిన జి.ఓ. నెం. 641 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వల్ల సిద్ధాపూర్ గ్రామంతో పాటు వై.యం. తాండ,కోడిచర్ల తాండ, ఎస్.బి. పల్లి,ఇన్ముల్ నర్వ, కోడిచర్ల,పెంజర్ల,బైర్ఖాన్ పల్లి, జశీదగూడ,మేలగూడ మరియు పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలు కలుషితమై, వ్యవసాయ భూములు దెబ్బతింటాయని, ఫలితంగా స్థానిక ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని వారు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నిర్ణయం వల్ల చుట్టుపక్కల గ్రామ ప్రజలు తీవ్ర



ఆందోళనలో ఉన్నారని, కావున ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని,తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో రూ.5.38 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం పిఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నాం మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. డివిజన్ పరిధిలో రూ.5.38 కోట్లకు పైగా అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సోమవారం పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీ షేక్ హమీద్ పటేల్ శంకుస్థాపన చేశారు.ప్రేమ్ నగర్ బీ బ్లాకులో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో,ఓయూ ప్రొఫెసర్ కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.98 కోట్ల అంచనా వ్యయంతో, శ్రీరామ్ నగర్ ఏ బ్లాకులో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు,కాలనీ వాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కొండాపూర్ డివిజన్‌ను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనికి నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అన్ని కాలనీల్లో రహదారులు, డ్రైనేజీలు,స్మశాన వాటికలు, ఇతర మౌలిక





వసతులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.నాణ్యతతో కూడిన పనులు చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు.మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ మాట్లాడుతూ... కొండాపూర్ డివిజన్ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ సహకారంతో భారీ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులు కల్పించే వరకు తమ ప్రయత్నం కొనసాగుతుందని పేర్కొన్నారు.స్థానికులు కూడా అభివృద్ధి పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటికీ ఆదర్శం

## మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం

## చేవెళ్లలో ఘనంగా వర్ధంతి.. విగ్రహానికి నివాళులర్పించిన బీజేపీ నాయకులు



**చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి):** భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయానికి జీవితాంతం కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో ఘనంగా నివాళులర్పించారు. బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో, సామాజిక సమానత్వం సాధనలో, అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు భావితరాలకు మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ వాటిని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, మాణిక్య రెడ్డి, కుంచం శ్రీనివాస్, జయశంకర్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, జనరల్ సెక్రటరీ పత్తి సత్యనారాయణ, చేగురి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిసరి శ్రీకాంత్ రెడ్డి, శివకుమార్ గౌడ్, నాగరాజు గౌడ్, కరకే సత్యనారాయణ, అభిషేక్ రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, గణేష్, జైసింహా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పాగా వెంకటేష్, అత్తెల్లి శేఖర్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, మాల నరేష్, భరత్, కేశపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎర్ర గోవర్ధన్, కృష్ణారెడ్డి, పి. సంజీవరెడ్డి, పి. రఘువర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణమోహన్, శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# మియాపూర్ మంగళవారం సంతకు అధికారిక అనుమతి:

## గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** మియాపూర్ మంగళవారం సంత నిర్వహణకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారిక అనుమతి లభించింది.రేపటి నుంచి ప్రతి మంగళవారం సంత అధికారిక అనుమతులతో యథావిధిగా నిర్వహించ బడుతుంది.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్,సీఎంసీ కమిషనర్ మేడం, సంబంధిత అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ మార్కెట్ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో బోయిని మహేష్ యాదవ్, అడ్వకేట్ కిషోర్ యాదవ్, లక్ష్మణ్, రాధాకృష్ణ యాదవ్, గణేష్ ముదిరాజ్, దేవేందర్,మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యాపారులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## ఆర్డీఓ పార్థసింహారెడ్డి

## 8 ఫిర్యాదులు స్వీకరణ



**చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి అన్నారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 8 ఫిర్యాదులు స్వీకరించారు. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 3, పెన్షన్‌లకు సంబంధించిన 5 దరఖాస్తులు అందినట్లు ఆర్డీఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ పార్థసింహారెడ్డి సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మదర్ డైరీ ముందు వృధాగా పోతున్న నీరు వార్తకు అధికారుల స్పందన



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 06(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ మదర్ డైరీ ముందు డ్రైనేజ్ నుండి మంచినీరు లీకేజీ అవుతూ రోడ్డుపై వృధాగా పోతున్న దృశ్యం ప్రజాజ్యోతి కెమెరా కంటికి చిక్కింది. ఒకవైపు మంచినీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ఇలా మంచినీరు వృధాగా రోడ్డు పాలు అవుతుండడంతో ప్రజాజ్యోతి దినపత్రికలో మదర్ డైరీ ముందు వృధాగా పోతున్న మంచినీరు అనే శీర్షికన వార్తా కథనాన్ని ప్రచురించడం జరిగింది. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు.సమస్య పరిష్కారానికి కృషి చేసిన అధికారులకు సిబ్బందికి, సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రజాజ్యోతి కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# యెన్కెపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష

**బి ఎల్ ఓ ల పనితీరుపై ఆరా.. ప్రతి అర్హ ఓటరికి సేవలు అందించాలని ఆదేశం పాఠశాల సమస్యల పరిష్కారానికి చర్యలు.. కొత్త టాయిలెట్లు, శిథిల గది తొలగింపునకు గ్రీన్ సిగ్నల్**





**మొయినాబాద్, జూలై 6 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి యెన్కెపల్లి వార్డులో జరుగుతున్న ఎస్ ఆర్ ఓ ( ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా ఫారాల పంపిణీ, ఫారాలు నింపడం, వాటిని డిజిటలైజ్ చేసే ప్రక్రియపై బి ఎల్ ఓ లను నేరుగా ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అర్హ ఓటరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం యెన్కెపల్లి ప్రభుత్వ హైస్కూల్‌ను సందర్శించిన కలెక్టర్‌కు 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్ పాఠశాల సమస్యలను వివరించారు. విద్యార్థుల అవసరాల దృష్ట్యా కొత్త మరుగుదొడ్లు నిర్మించాలని, ప్రాథమిక పాఠశాలలో శిథిలావస్థకు చేరిన గదిని తొలగించి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు సంబంధించిన ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు పాఠశాలల్లో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్, వార్డు ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి, ఏఈఆర్ఓ అధికారులు, 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్, మున్సిపల్ సిబ్బంది, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు. కలెక్టర్ పర్యటనతో ఎస్ ఆర్ ఐ ప్రక్రియ వేగవంతమవడంతో పాటు పాఠశాల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

# మియాపూర్ మంగళవారం సంతకు గ్రీన్ సిగ్నల్

**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారిక అనుమతి మహేష్ యాదవ్**



**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** మియాపూర్ ప్రాంత ప్రజలకు, వ్యాపారులకు శుభవార్త. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి మియాపూర్ మంగళవారం సంత నిర్వహణకు అధికారిక అనుమతి పత్రం సోమవారం అందడం జరిగింది.మార్కెట్ కమిటీ ప్రతినిధులు ఈ అనుమతి పత్రాన్ని అధికారికంగా స్వీకరించారు.గత నాలుగు వారాలుగా మార్కెట్ వ్యాపారుల జీవనోపాధిని కాపాడాలనే లక్ష్యంతో చేపట్టిన నిరంతర పోరాటానికి ఇది విజయవంతమైన ఫలితం. ఇకపై రేపటి నుంచి ప్రతి మంగళవారం మియాపూర్ మంగళవారం సంత ఎటువంటి ఆటంకాలు లేకుండా, అధికారిక అనుమతులతో నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఈ అనుమతి లభించేందుకు సహకరించిన పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి,కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ కి,సీఎంసీ కమిషనర్ సృజన ఐఏఎస్ కి, సంబంధిత అధికారులకు,స్థానిక ప్రజాప్రతినిధులకు,ఈ ఉద్యమానికి అండగా నిలిచిన మిత్రులకు,మార్కెట్ కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బోయిని మహేష్ యాదవ్,అడ్వకేట్ కిషోర్ యాదవ్, లక్ష్మణ్,రాధాకృష్ణ యాదవ్, గణేష్,దేవేందర్ మరియు మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యాపారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో ట్రాఫిక్‌ను సురక్షితంగా సాఫీగా నిర్వహించేందుకు సమీక్షా సమావేశం

**సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**





**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్,ఐపీఎస్,అధ్యక్షతన ట్రాఫిక్ నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయడం,ప్రజలకు అంతరాయం లేకుండా సాఫీగా రాకపోకలు సాగేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. వర్షాకాలంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో పెండింగ్ పనులను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే రాంగ్ రూట్ ప్రయాణాలు, ప్రమాదకర డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫ్రీ లెఫ్ట్‌ల వద్ద వాహనాల నిలుపుదలను నివారించి ట్రాఫిక్ నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని, యూ–టర్న్‌ల వద్ద ట్రాఫిక్ ఫ్రీ మూవ్‌మెంట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశం అనంతరం జాయింట్ సీపీ గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు,బాటిల్‌నెక్ పాయింట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి విలేజ్, రాడిసన్ జంక్షన్, ఏఎంబీ మాల్ జంక్షన్, కొత్తగూడ జంక్షన్,అంజయ్యనగర్, లేబర్ అడ్డా ప్రాంతాలను సందర్శించి ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు.పరిశీలన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీకి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా బాటిల్‌నెక్ ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారాల కోసం కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కేబుల్ బ్రిడ్జి నుంచి ఐకియా ఫ్లైఓవర్ వరకు ఉన్న రెగ్యులర్ వీఐపీ, వీవీఐపీ మార్గాన్ని పరిశీలించి ట్రాఫిక్ ప్రవాహం, సిగ్నల్ నిర్వహణ, జంక్షన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.పోలీస్ ఉన్నతాధికారులు,ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వోలు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రోడ్లపై నిరంతరం అందుబాటులో ఉండాలని,ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని జాయింట్ సీపీ ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రజల సౌకర్యం, సురక్షిత ప్రయాణమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశం మరియు క్షేత్రస్థాయి పరిశీలనలో ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి,ఐపీఎస్., ట్రాఫిక్–1 డీసీపీ ఎస్. రవికుమార్,అదనపు డీసీపీ ట్రాఫిక్–1 జి. హనుమంతరావు, ఏడీసీపీలు, ఏసీపీలు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశభక్తి నినాదం కాదు త్యాగంలోనే కన్పిస్తోంది

**శ్యామా ప్రసాద్ ముఖర్జీ మరణమే నిదర్శనం!**

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్ :** బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖర్జీ త్యాగం దేశభక్తుల హృదయాల్లో శాశ్వతంకొంతమంది పదవుల కోసం రాజకీయాలు చేస్తారు. రాజకీయాలను దేశసేవకు సాధనంగా చేసుకున్న మహనీయుడు ముఖర్జీ. శ్యామా ప్రసాద్ ఆశయాలను తూ.చ తప్పక అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా,స్టార్టప్ ఇండియా ముఖర్జీ ఆకాంక్షలేదళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న మోదీ సర్కార్. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.దేశం కోసం మాట్లాడినవారు ఎందరో ఉన్నారు. దేశం కోసం ప్రాణం ఇచ్చినవారు చాలా కొద్దిమంది ఉంటారు. అందులో శ్యామా ప్రసాద్ ముఖర్జీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. దేశం కోసం బలిదానం చేసిన మహనీయుల త్యాగాన్ని మరచిపోయిన జాతి తన భవిష్యత్తును కూడా కోల్పోతుందనే విషయాన్ని గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ఆశయాలను, ఆకాంక్షలను నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నితిన్ నబిన్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ తూ.చ తప్పుకుండా అమలు చేస్తోందని తెలిపారు. భారత్ కు అణ్వస్త్రాలను సమకూర్చడం, 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగం చేయడంతోపాటు మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి పథకాల అమలుతో స్వయం సమృద్ధి దేశంగా భారత్ ను తీర్చిదిద్దుతుండటమే ఇందుకు నిదర్శమని పేర్కొన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం కూడా నరేంద్రమోదీదే. శ్యామా ప్రసాద్ ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి



# ఎస్సీ బాలికల హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలి

**మంత్రి శ్రీధర్‌బాబుకు ఎస్ఎఫ్ఐ వినతి**



**చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి):** చేవెళ్లలోని ఎస్సీ బాలికల హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2018లో మంజూరైన ఎస్సీ బాలికల హాస్టల్ ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతోందని, దీంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సొంత భవనం లేకపోవడంతో సరైన వసతి, మౌలిక సదుపాయాలు అందడం లేదని, విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల వల్ల కొందరు విద్యార్థినులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది:

**వి జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది,ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పకుండా పరిశీలించుకోవాలి, స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ,మదీనాగూడ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ నందు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు..బూత్ లెవల్ అధికారులు తో మాట్లాడి,ఓటరు నమోదు ఫారాలు పూర్తిగా పరిశీలించి,ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితమైన వివరాలతో నింపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించి, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును నమోదు చేసుకునేలా అధికారులు పారదర్శకంగా,సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో కీలకమని పేర్కొంటూ,ప్రతి ఓటరు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని కోరారు.

# మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో మహిళలకు గొడుగులు పంపిణీ



**శేరిలింగంపల్లి, జూలై 06 (ప్రజాజ్యోతి):** మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలోపీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేతుల మీదుగా ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మహిళలకు తన చేతుల మీదుగా ఉచిత గొడుగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ... ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతమ్‌ను అభినందించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలకు గొడుగులు అందించడం అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ బాధ్యత అని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు,రజిని, కవిత,సంగీత,ఆశ, త్రిలోచ,మహిళలు తదితులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ షామా ప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతి

**జయంతి సందర్భంగా వృక్షపోషణ కార్యక్రమం.. పర్యావరణ పరిరక్షణకు పిలుపు**

**ముఖర్జీ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.. నాయకుల పిలుపు**



**మొయినాబాద్ :జూలై 6(ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మండల ఆధ్వర్యంలో కనకమామిడి గ్రామంలో డాక్టర్ షామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అనంతరం పర్యావరణ పరిరక్షణకు చిహ్నంగా విస్తృతంగా వృక్షపోషణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంవెల్లి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డాక్టర్ షామా ప్రసాద్ ముఖర్జీ దేశభక్తి, విద్యా అభివృద్ధి, జాతీయ సమైక్యత కోసం చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మండల అధ్యక్షులు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాయనోళ్ళ రవీందర్ యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీధర్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి అత్తాపురం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు జున్ జుర్ వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాగేష్, పల్లె రాంరెడ్డి, జంగయ్య, సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ షామా ప్రసాద్ ముఖర్జీ జీవిత విశేషాలు, దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని నాయకులు పేర్కొన్నారు.

# పట్టణ ప్రగతికి పెద్దపీట.. రైతు సంక్షేమానికి భరోసా

**చేవెళ్లలో రూ.18.57 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**డీఏపీ కొరత లేకుండా చర్యలు..**

**రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**







చేవెళ్ల, జూలై 6 (ప్రజా జ్యోతి): పట్టణాల సమగ్ర అభివృద్ధితో పాటు రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కలిసి సోమవారం చేవెళ్ల నియోజకవర్గంలో రూ.18.57 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం**

శంకర్‌పల్లి మున్సిపాలిటీలో రూ.75 లక్షలతో బీడీఎల్ చౌరస్తా సుందరీకరణ పనులు, రూ.55 లక్షలతో సక్షన్ జెట్టింగ్ మిషన్‌ను ప్రారంభించారు. చేవెళ్ల మండలం ఈర్లపల్లిలో గ్రామపంచాయతీ భవనం, కాంపౌండ్‌వాల్, సీసీ రోడ్లు, వీధి దీపాల పనులను ప్రారంభించారు. చేవెళ్ల మున్సిపాలిటీలో శంకర్‌పల్లి చౌరస్తా వద్ద రూ.2 కోట్లతో జంక్షన్ డెవలప్‌మెంట్ పనులకు, అంగడి బజార్‌లో రూ.24 లక్షల సీసీ రోడ్డు, పామేనలో రూ.25 లక్షల(కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి సొంత నిధులు) బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. షాబాద్ మండలంలో సర్దార్‌నగర్ మార్కెట్ యార్డులో రూ.2.97 కోట్ల అభివృద్ధి పనులు, అప్పల్లిగూడ--గొల్లబస్తి రహదారికి రూ.4.10 కోట్ల పనులు, షాబాద్--షాద్‌నగర్ పీడబ్ల్యూడీ రోడ్డుకు రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు, మండల కేంద్రంలో రూ.55 లక్షలతో పలు పనులు, మల్లారెడ్డిగూడలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, వీధి దీపాల పనులకు శంకుస్థాపన చేశారు. ముడిమ్యాల గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన డ్వాక్రా భవనం, రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించి, రూ.65 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, స్ట్రీట్‌లైట్లను ప్రజలకు అంకితం చేశారు.

పట్టణాలకు మెరుగైన మౌలిక వసతులు పట్టణాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రహదారులు, డ్రైనేజీలు, సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, చేపడుతున్న అభివృద్ధి పనులతో ప్రజలతో పాటు వాహనదారులకు కూడా మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

**రైతులకు అండగా ప్రభుత్వం**

షాబాద్ మండలం నాగర్‌గూడలో నిర్వహించిన రైతుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రైతులే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని అన్నారు. చేవెళ్ల ప్రాంత రైతులు పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో రాష్ట్రానికి విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఆధునిక మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, ఇబ్రహీంపట్నంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ ప్రమాణాల వ్యవసాయ మార్కెట్ రైతులకు మరింత ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు.

**డీఏపీ కొరత ఉండొద్దు**

చందనవెల్లి పారిశ్రామిక ప్రాంతానికి సంబంధించి రైతుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని, భూసేకరణలో రైతుల ప్రయోజనాలను కాపాడుతామని హామీ ఇచ్చారు. జిల్లాలో డీఏపీ ఎరువుల కొరత తలెత్తకుండా తగిన నిల్వలు ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్ పంపిణీ విధానంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు, ఈర్ల పల్లి గ్రామ సర్పంచ్ లావణ్య రాజశేఖర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డు.. సేవాభావానికి నిదర్శనం

**కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి సేవాస్ఫూర్తిని అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**రూ.25 లక్షల బీటీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం**





**చేవెళ్ల, జూలై 6(ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో ముందుకు వచ్చిన చేవెళ్ల మున్సిపాలిటీ పామేన వార్డు కౌన్సిలర్ ధవల్గారి గోపాల్‌రెడ్డి సేవాభావం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రహదారి సమస్యను గుర్తించి రూ.25 లక్షల సొంత నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి పూనుకోవడం విశేషంగా నిలిచింది. సోమవారం రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల కోసం సొంత నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజా ప్రతినిధి అంటే ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలని, ఆ దిశగా గోపాల్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సేవాభావంతో పనిచేసే నాయకుల వల్లే గ్రామాలు, వార్డులు వేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. కౌన్సిలర్ ధవల్గారి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం సేవ చేస్తానన్నారు. రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పామేన వార్డును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగిస్తానని చెప్పారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలు, విద్యార్థులు, వాహనదారుల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, అధికారులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కౌకూర్‌లో ఎస్ ఐ ఆర్ పై నివాసితులకు అవగాహన కార్యక్రమం



**అల్వాల్ జూలై 6 ప్రజా జ్యోతి** యాప్రాల్ డివిజన్ పరిధిలోని కౌకూర్‌లో ఉన్న గ్రీన్‌వుడ్స్ రెసిడెన్సీ, విల్లా ఆర్కిడ్స్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై నివాసితులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా ప్రక్రియలో పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. అవసరమైన దరఖాస్తు ఫారాలను నిర్ణీత గడువులోపు సమర్పించి ఓటరు జాబితాలో వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చూసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం కావాలంటే ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటరు జాబితా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివకుమార్, బూత్ లెవల్ అధికారులు (చురుకుగా పాల్గొని, ఓటరు ధృవీకరణ ప్రక్రియ, ఎస్ ఐ ఆర్ దరఖాస్తు ఫారాలను నింపే విధానం, అవసరమైన పత్రాల వివరాలపై నివాసితులకు సమగ్ర అవగాహన కల్పించారు. సందేహాలకు సమాధానాలు ఇస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించారు. అదేవిధంగా గ్రీన్‌వుడ్స్ రెసిడెన్సీ కమిటీ సభ్యులు నీలేష్ యాదవ్, ప్రసాద్, రాఘవేందర్, అలాగే విల్లా ఆర్కిడ్స్ అధ్యక్షుడు ప్రశాంత్ కార్యక్రమంలో పాల్గొని, నివాసితులకు ఎస్ ఐ ఆర్ దరఖాస్తు ఫారాలను సరైన విధంగా ఎలా నింపాలో వివరించి, ప్రతి అర్హుడైన ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమానికి నివాసితులు విశేషంగా స్పందించారు. తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, పొరుగువారు కూడా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పాల్గొనేలా చైతన్యం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు

**డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధనకు కృషి చేయాలి**

**125వ జయంతి సందర్భంగా షాబాద్‌లో ఘన నివాళులు...**

**మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం**

**బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు మహేందర్**



**షాబాద్, జులై 6 (ప్రజాజ్యోతి )** భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు, జాతీయవాది మహానేత డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా సోమవారం షాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు మహేందర్ ఆధ్వర్యంలో.... ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం షాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... దేశ సమైక్యత, జాతీయవాద భావజాలానికి డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి, సమాజ సేవకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లంబాడి రాము, మండల ప్రధాన కార్యదర్శి దాదే హరీష్, దళిత మోర్చా అధ్యక్షుడు లింగాల మహేందర్, తాళ్ల నవీన్ గౌడ్, గోపాల్ నారాయణ, కృష్ణచారి, శేఖర్, విజయ్ కుమార్, అనంతం, రమేష్, విక్రమ్, వివేక్, రాఘవేందర్ శివ, శ్రీశైలం, మల్లేష్, రాధాకృష్ణ, మల్లికార్జున్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కూకట్ పల్లి, జూలై 06 (ప్రజా జ్యోతి) :** నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మ ఏరియాలో సతీష్ కుమార్ కార్మికుడు పెయింటింగ్ కాంటాక్ట్ దగ్గర పని చేసేవాడు, కార్మికుడు సతీష్ కుమార్ కి గత నెల మార్చి నెల వేతనం మొత్తం 20,000/- వేల రూపాయలు సతీష్ కుమార్ కు రావాల్సి ఉండగా పెయింటింగ్ కాంటాక్ట్ నిర్లక్ష్యం చేస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవాడు, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన పెయింటింగ్ కాంటాక్ట్ దగ్గరికి వెళ్లి పెయింటింగ్ కార్మికుడు సతీష్ కుమార్ కు రావాల్సిన వేతనం మొత్తం 20,000/- రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# దళిత బహుజనుల కోసం అవిశ్రాంత కృషి

**భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి**

**దళిత సంఘాల నాయకులు**



**నందిగామ, జూలై 06(ప్రజాజ్యోతి):** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు చిరకాలం స్ఫూర్తిదాయకమని అన్నారు. షాద్ నగర్ పట్టణంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జనార్దన్, రవి, కర్రోల్లా సురేందర్, సింగపగ జంగయ్య, బాలరాజ్, శ్రీహరి, కృష్ణయ్య, జంగయ్య, సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేను సైతం 2.0 లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు ప్రారంభించిన ఏసిపి కాశిరెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 06(ప్రజాజ్యోతి)** మల్కాజ్ గిరి కమిషనరేట్ సిపి సుమతి ఆదేశాల మేరకు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నేను సైతం 2.0 కార్యక్రమంలో భాగంగా హిల్స్ కాలనీ, శ్రీ వైష్ణవి శరణ్ అపార్ట్మెంట్, జడ్జెస్ కాలనీ, స్వామి నారాయణ కాలనీ, బి.యన్.రెడ్డి కాలనీ,సూర్య నగర్, ఇంజాపూర్ లలో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మొత్తం 81సీసీ కెమెరాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి కాశిరెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతే లక్ష్యంగా చేపట్టిన నేను సైతం 2.0 కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రజలు తమ కాలనీలు, ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాలు, దేవాలయాలు వంటి రద్దీ ప్రాంతాల్లో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరాలను అరికట్టడంతో పాటు సంఘటనలు జరిగిన వెంటనే నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. రవిబాబు,ఎస్ఐలు, సిబ్బంది, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల్లో పేదలకు 26 శాతం ఉచిత విద్య అందించాలి

**అధిక ఫీజులను నియంత్రించాలి**

**మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘాలు**




**తాండూరు జులై 6 ప్రజా జ్యోతి :-** ప్రైవేటు విద్యాసంస్థల్లో పేదలకు విద్య హక్కు చట్ట ప్రకారం 25% ఉచిత విద్యను అందించాలని విద్యార్థి సంఘాలతో పాటు ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వం అన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు తాండూరు మండలం విద్యాధికారి ఇందుప్రియను కలిసిన విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి,ప్రజా సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పి శ్రీనివాస్, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ ఇంచార్జ్ ఎండి సాదిక్ మాట్లాడుతూ సంఘాల నాయకులు మాట్లాడుతూ తాండూరు పట్టణంలో కొనసాగుతున్న శ్రీ చైతన్య, నారాయణ, ది మాస్టర్ మైండ్,వివిధ ప్రైవేటు పాఠశాలలో 2005 విద్యా హక్కు చట్ట ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలనే నిబంధనలను అందరూ పాటించాలని డిమాండ్ చేశారు. ఇష్టానుసారంగా ఫీజులను పెంచుతూ దోపిడికి చదువు అందనంత దూరంలోకి తీసుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు ప్రైవేట్ పాఠశాలల యజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే త్వరలోనే శ్రీ చైతన్య,నారాయణ కార్పొరేట్ ప్రైవేటు స్కూళ్ల ఫీజుల దోపిడికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సమితి,తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి, విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి ఇంచార్జి ఎండి సాదిక్,ప్రజా సంఘాల నాయకులు రాములు రాజు కుమార్ తదితరులు ఉన్నారు.

# ఆడపడుచు వివాహానికి అన్నయ్యగా సీఎం రేవంత్ రెడ్డి

**కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణి**



**పెద్దేముల్ జులై 6 ప్రజా జ్యోతి :-** ఆడపడుచు వివాహానికి పెద్దన్నయ్యగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 ఏళ్లు నిండిన ఆడపడుచు వివాహం అనంతరం ఆ కుటుంబానికి భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా రూ 1,0016 రూపాయల సహాయం అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో సోమవారం రోజు ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారాక్ చెక్కులను పంపిణి చేయడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమం పెద్దెముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, యంపిడిఓ తిరుమల స్వామి, ఎంఈఓ నర్సింగ్ రావు, పెద్దేముల్ గ్రామ సర్పంచ్ చిన్న డివై నర్సింలు, పెద్దెముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. మహిపాల్ రెడ్డి, టి.పి.సి.సి. మైనార్టీ డిపార్ట్మెంట్ , రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్. తదితరులు పాల్గొన్నారు

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**-పెద్ద ప్రమాదమే తప్పిందన్న స్థానికులు**

**-ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది**





**తాండూరు జులై 6 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామానికి చెందిన లైన్ వెంకటేష్ అనే వ్యక్తి ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటున్న ఇల్లు సోమవారం తెల్లవారు జామున విద్యుత్ షాక్ షర్కుట్ తో ఇల్లు దగ్ధం అయిన ఘటన చోటు చేసుకుంది. గమనించిన స్థానికులు తాండూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేశారు. స్థానికులు తెలిపిన వివరణ ప్రకారం వృత్తి రీత్యా లారీ డ్రైవర్ కావడంతో రాత్రి వేళ వెళ్లాడని చెప్పారు. ఆ రాత్రికి తండ్రి లేని కారణంగా ఆ ముగ్గురు పిల్లలు సొంత ఇంటిలో కాకుండా బాబాయ్ ఇంట్లో పడుకున్నారు. ఎప్పటికి అదే ఇంట్లో నిద్రపోయేవారని ఆ ఒక్కరోజు ఇలా జరిగిందని స్థానికులు ఆందోళన చెందారు విద్యుత్ షాక్ తో ఇంట్లో అంటు కున్న మంటలతో ఇంట్లోని వివిధ కాగితాలతో పాటు,ఆధార్ కార్డులు వివిధ గుర్తింపు కార్డులు అన్ని కూడ కాలి బూడిదైపోయినట్లు చెప్పారు. దీంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని పలువురు చెప్తున్నారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# ఎస్ఐఆర్‌లో ప్రతి అర్హుడూ భాగస్వామి కావాలి

**బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

**మల్కాపూర్ 12వ వార్డులో ఓటరు జాబితా పరిశీలన**



**చేవెళ్ల జూలై 06(ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మల్కాపూర్ 12వ వార్డులో నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఆయన బీఎల్‌వోలతో కలిసి ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాల్లో ఉన్న లోపాలు, మార్పులు, చేర్పులు, సవరణలపై బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అనంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తమ ఓటరు వివరాలను స్వయంగా పరిశీలించుకుని అవసరమైతే వెంటనే సవరణలు చేయించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత పౌరుడు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామి కావడం ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం వార్డు ప్రజలు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాలకు అండ ఎమ్మార్పీఎస్ జెండా :

**బత్తిన సుధాకర్ మాదిగ**



**రంగారెడ్డి జూలై 6 (ప్రజా జ్యోతి)** పీడిత వర్గాలకు అండ ఎమ్మార్పీఎస్ జెండా అని ఎల్బీనగర్ ఇన్చార్జి బత్తిన సుధాకర్ మాదిగ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలో సుభాష్ చంద్రబోస్ కాలనీ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు హుస్సేన్ మాదిగ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ఉద్యమ చరిత్రలో మూడున్నర దశాబ్దాల పాటు సుదీర్ఘంగా పోరాడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం మాదిగ దండోరా అని గుర్తు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మన కల్పించిన రిజర్వేషన్ ఫలాలను జనాభా తమాషా ప్రకారం పంచుకోవాలని పోరు చేసిన మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగలు నాయకత్వంలో వర్గీకరణ ఫలాలు సాధించినాము. పీడిత వర్గాల పక్షాన అనేక ఉద్యమాలు చేసి వృద్ధులు వికలాంగులు ఆకలికేకల పోరు ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను ప్రజల పక్షాన ప్రభుత్వాలతో పోరాడి సాధించిన చరిత్ర మనకున్నదని తెలిపారు. సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలాలను జాతి ప్రజలకు విద్య విజ్ఞానం నైపుణ్యాన్ని సాధించుకో వాల్సిన అవసరం ఉన్నదని విజ్ఞప్తి చేసినారు. నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ బస్తీ అధ్యక్షుడిగా రాము మాదిగ ,ఉపాధ్యక్షుడిగా కృపా రాజు , కార్యదర్శిగా రామకృష్ణ , అయ్య స్వామి , బాతు రాజు, శ్రీరాములు, చిరంజీవి లను ఎన్నుకున్నారు.

# అక్కంపల్లి గ్రామంలో కంజర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**ఆషాఢం సందర్భంగా మహిళలతో ఘనంగా “గోరింటాకు సంబరాలు**



**యాలాల్ జులై 7 ప్రజా జ్యోతి** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అక్కంపల్లి గ్రామంలో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళల కోసం “ఆషాఢం గోరింటాకు సంబరాలు” ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంజర్ల విజయలక్ష్మి యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ ఆడబిడ్డల ఆచారాలు, సంప్రదాయాలు,సంస్కృతిని భావితరాలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలందరూ ఒకే వేదికపై చేరి గోరింటాకు నూరడం, ఒకరికొకరు గోరింటాకు పెట్టుకోవడం,సంప్రదాయ జానపద పాటలు పాడడం, ఆటలు ఆడడం,పరస్పరం ఆత్మీయంగా కలుసుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలందరూ ఎలాంటి తార,తమ్యాలు లేకుండా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి కూర్చొని ఆనందాన్ని పంచుకోవడం ఈ కార్యక్రమం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. గ్రామీణ సంస్కృతిని కాపాడుతూ మహిళల్లో ఐక్యత, ఆత్మీయత, సామాజిక బంధాలను మరింత బలోపేతం చేయడమే ఫౌండేషన్ సంకల్పమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటేలా హాజరయ్యారని కంజర్ల విజయలక్ష్మి యాదవ్ తెలిపారు భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల విజయలక్ష్మి యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో అక్కంపల్లి సర్పంచ్ ర్యాలపేట లక్ష్మిరాములు మాజీ జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా,దిలీప్ కుమార్, క్రాంతి ప్రకాశ్ గౌడ్,విజయ్,అనిల్ కుమార్ గౌడ్,జగదీష్,నవీన్ గౌడ్ నందకుమార్,పండు కమలమ్మ, బాబు పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు**



**తాండూరు జులై 6 ప్రజా జ్యోతి :-** భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి వేడుకలు తాండూరు పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సిఐటియు, ప్రజా హక్కుల పోరాట సమితి, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలు లేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పి ఆనంద్ కుమార్ సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ ఇంచార్జ్ ఎండి సాదిక్,మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతిని జరుపు కోవడం సంతోషకర మన్నారు. దేశ చట్టసభల్లో దాదాపు 52సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యుడిగా 30సంవత్సరాలు కేంద్ర మంత్రిగా అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు డప్పు మహేందర్,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకుడు కే చంద్రయ్య, కురువ సంఘం జిల్లా నాయకులు బాలప్ప, ఎమ్మార్పీఎస్ తాండూర్ పట్టణ అధికార ప్రతినిధి జె నరేష్,తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలితాలను అందిపుచ్చుకోవాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్**

**నేడు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**వీరుల త్యాగాలు స్మరించుకునేలా జెండాలు ఎగరేయాలి**

**గ్రామాల్లో జెండా పండుగను ఘనంగా నిర్వహించాలి**

**మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం**



**యాచారం, జులై 06 (ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ ఫలితాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ చెప్పారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నేడు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగరవేసి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని మహేష్ చెప్పారు. ఏబిసిడి వర్గీకరణ కోసం ఎందరో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రాణ త్యాగాలు చేశారని ఈ క్రమంలో ఉద్యమకారులపై పోలీసులు ఎన్ని కేసులు మోపినా లాఠీ దెబ్బలకు సైతం వెనకడుగు వేయకుండా ఆటుపోట్లు ఎన్నైనా నిరంతర ఉద్యమాలు కొనసాగించారని చెప్పారు. జాతి భవిష్యత్తు కోసం ప్రాణాలను సైతం ఫణంగా త్యజించి ఉద్యమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ది అన్నారు. వీరుల త్యాగాలను ఘనంగా స్మరించుకునేలా జెండాలు ఎగరవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండలాధికార ప్రతినిధి మస్కు యాదగిరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రూ.90 లక్షలతో డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం



**అల్వాల్, జూలై 6 ప్రజా జ్యోతి** మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలను కాంగ్రెస్ నాయకులు సోమవారం పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి శివనగర్, సాయిదత్త కాలనీ, ఇంద్రానగర్ ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా తోట లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి ఆలయం ప్రాంతం నుంచి కొనసాగుతున్న డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో రూ.90 లక్షల వ్యయంతో డ్రైనేజ్ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం శివనగర్, సాయిదత్త కాలనీ, ఇంద్రానగర్ ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్య నుంచి పూర్తిస్థాయిలో ఉపశమనం పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేబుల్ శేఖర్, మల్లెల శివ, నాగేశ్వరరావు, భబిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొని తమ ప్రాంతాల్లోని సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.

# బాధ్యతాయుత భావన పెంపొందించేందుకే ఎన్నికలు

**హెచ్ఎం ఉదయశ్రీ**

**జడ్పీ హైస్కూల్లో స్కూల్ హౌస్ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక**

**హెడ్ బాయ్ గా జశ్వంత్, హెడ్ గర్ల్ గా అర్ఫియా, ఆంజుమ**



**యాచారం, జులై 06 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో బాధ్యతాయుత భావనను మరింత పెంపొందించేందుకే స్కూల్ హౌస్ కౌన్సిల్ సభ్యుల ఎన్నికలు నిర్వహించామని మేడిపల్లి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఉదయశ్రీ చెప్పారు. హైస్కూల్లో స్కూల్ హౌస్ కౌన్సిల్ సభ్యుల ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులు హెచ్ఎం ఉదయశ్రీ, టీచర్ల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. హెడ్ బాయ్ గా జాల జశ్వంత్, హెడ్ గర్ల్ గా అర్ఫియా, ఆంజుమ, డిప్యూటీ హెడ్ బాయ్ భాను, డిప్యూటీ హెడ్ గర్ల్ గా దోస వర్ష బాధ్యతలు స్వీకరించారు. హెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాయకత్వ పటిమ, సమర్థవంతమైన బాధ్యతాయుత భావన పెంపొందించేందుకే విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ఈ ఎన్నికలు నిర్వహించినట్లు హెచ్ఎం చెప్పారు. ఎన్నికైన విద్యార్థులు (స్కూల్ హౌస్ కౌన్సిల్ సభ్యులు) పాఠశాల సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావడంతో అభివృద్ధికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఎన్నికైన వారంతా తోటి విద్యార్థులకు ఆదర్శంగా ఉంటూనే సేవాదృక్పథంతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులతో పాటు పిఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్తా పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# దుర్గం చెరువు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులుతో గడ్డి మందు కొట్టడం జరిగింది.

## వీధి దీపాలు చేయడం జరిగింది విద్యార్థుల భద్రతే లక్ష్యం.. పాఠశాల ఆవరణలో కలుపు మొక్కల నిర్మూలనకు టీచర్ల చొరవ






**మోమిన్‌పేట్ జులై 6 (ప్రజా జ్యోతి )** మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గంచెరువు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపారు. పాఠశాల ఆవరణలో పెరిగిన కలుపు మొక్కలు, పొదలను నిర్మూలించేందుకు గడ్డిమందు (వీడ్ కిల్లర్) పిచికారీ చేయించారు. వర్షాకాలంలో పాఠశాల ప్రాంగణంలో కలుపు మొక్కలు అధికంగా పెరగడం వల్ల పాములు, విషపురుగులు సంచరించే ప్రమాదం ఉండటంతో పాటు విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పరిశుభ్రమైన, సురక్షితమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా పాఠశాలకు వచ్చి విద్యాభ్యాసం కొనసాగించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఈ సేవా భావాన్ని అభినందిస్తూ, పిల్లల క్షేమం కోసం ముందస్తు చర్యలు చేపట్టడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు. పంచాయతీ కార్మికుల సేవలు మరువలేమని గ్రామస్తులు ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గన్నేరువరం మండలానికి 26వ విడతలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు రూ. 18,66,500 మంజూరు కాగా, లబ్ధిదారులకు ఇప్పుడు చెక్కుల రూపంలో అందజేస్తున్నామ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ ఇప్ప నరేందర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జె.మన్మోహన్ రావు,మాతంగి అనిల్,చింతల శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి, న్యాత జీవన్, మాదరి శ్రీనివాస్, మార్కం మల్లేశ్, మల్ రెడ్డి, తిరుపతి, సంగు వేణు, డి.మల్లేశం, సంతోష్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ మీద నుంచి కిందకు తోసేసిన భార్య




**నిజామాబాద్ :** తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. వివాహమై ఫ్యామిలీ ఉన్నప్పటికీ పరాయి వ్యక్తిపై వ్యామోహంతో ఓ ఇల్లాలు చేసిన పని అందర్నీ షాక్‌కి గురి చేసింది. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి, చనిపోలేదని తెలుసుకొని నరాల్లోకి హార్పిక్ ఇంజెక్ట్ చేసి కిరాతకంగా హతమార్చింది. దీన్ని గ్రహించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ స్టైల్‌లో పోలీసులు విచారించడంతో అసలు విషయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ శివారులో నివాసం ఉంటున్న సంధ్య, ప్రశాంత్ చాలా కాలం క్రితం వివాహమైంది. అయితే ఈ మధ్య కాలంలో వారి మధ్య తగాదాలు మొదలయ్యాయి. దీనికి సంధ్య ప్రవర్తన కారణంగా తెలుస్తోంది. ఆమె వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్టు బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భర్త ఆమెను నిలదీయడం మొదలు పెట్టారు. ఈ విషయంలో దంపతులు ఇద్దరూ తరచూ గొడవలు పడుతుండే వారు. ఇలా నిత్యం ఇదే విషయంలో రగడ జరగుతోందన్న అసహనంతో సంధ్య తీవ్రమైన నిర్ణయం తీసుకుంది. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను వదిలించుకుంటే ఎలా ఉంటుందని స్కెచ్ వేసింది. దీనికి ప్రియుడు కూడా ఓకే చెప్పాడు. అయితే ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు ప్లాన్ చేశారు. దీనికి తన భర్తకు ఉన్న మద్యం అలవాటును వాడుకుంది. ఒక రోజు తన భర్తకు ఫుల్‌గా మద్యం తాగించింది. మద్యం మత్తులో ఉన్న భర్తను ప్రియుడితో కలిసి బిల్డింగ్‌పైకి తీసుకెళ్లింది. అక్కడి నుంచి తోసేసి హత్య చేయాలని అనుకుంది. ఇద్దరూ కలిసి ప్రశాంత్‌ను బిల్డింగ్ పై నుంచి తోసేశారు. అయితే అక్కడి నుంచి పడినప్పటికి గాయాలతో ఉన్న ప్రశాంత్ ప్రాణాలు ఉన్నాయి. ఇలా అయితే లాభం లేదని గ్రహించి, కొనఊపిరితో ఉన్న భర్త ప్రాణాలు తీసేందుకు మరో కిరాతకానికి ఒడిగట్టింది. బిల్డింగ్ పైనుంచి పడిపోయి గాయాలతో బాధపడుతున్న భర్తకు బాత్‌రూమ్‌లో ఉన్న హార్పిక్ ఎక్కించింది. ప్రియుడితో కలిసి సిరింజ్ సహాయంతో నరాల్లోకి హార్పిక్ ఇంజెక్ట్ చేసింది. హార్పిక్ శరీరంలోని అన్ని భాగాలకు విస్తరించింది. దీంతో ఒళ్లంతా విషపూరితమై అవయవాలు పని చేయడం మనేశాయి. దీంతో అతి దారుణంగా ప్రశాంత్ కన్నుమూశాడు. మద్యం మత్తులో బిల్డింగ్‌పై నుంచి పడి చనిపోయాడని అందర్నీ నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే దీనిపై ప్రశాంతం కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. చాలా కాలంగా కుటుంబంలో జరుగుతున్న పరిణామాలు తెలిసిన వారంతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాడీని పోస్టుమార్టానికి పంపిస్తే అసలు గుట్టు వెలుగు చూసింది. దీంతో సంధ్య, ఆమె ప్రియుడిని అదుపులోకి తీసుకొని విచారించారు. నేరాన్ని అంగీకరించడంతో వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచారు. పరాయి వ్యక్తి మోజులో పడి భర్త ప్రాణాలు తీస్తున్న ఘటనలు రోజు రోజుకు ఎక్కువవుతున్నాయి. దీనిపై సమాజంలో ఒక విధమైన అలజడి రేగుతోంది. కుటుంబ బంధాలపై అవగాహన లేకపోవడం, క్షణికావేశాలతోనే ఇలాంటి కేసులు పెరుగుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. బంధాల కంటే సౌఖ్యాలకు, ఆర్థిక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కారణమని అంటున్నారు.

## మోమిన్‌పేట్ ఎస్సై భరత్ భూషణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ అరిఫ్ పటేల్

మోమిన్ పేట్ (ప్రజా జ్యోతి)వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఎన్కేపల్లి గ్రామ మైనారిటీ యూత్ అధ్యక్షుడు అరిఫ్ పటేల్, ఎస్సై భరత్ భూషణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



**మోమిన్ పెట్ జులై 6 (ప్రజా జ్యోతి)** ఈ సందర్భంగా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, యువత సామాజిక బాధ్యత, ప్రజలు--పోలీసుల మధ్య సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారానికి పరస్పర సహకారం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం ఎస్సై భరత్ భూషణ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై సేవలు అభినందనీయమని అరిఫ్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని, యువత బాధ్యతాయుతంగా వ్యవహరించి సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలని ఎస్సై భరత్ భూషణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, మైనారిటీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎంపిక :




**కొడంగల్ జులై 6 ప్రజా జ్యోతి న్యూస్ :**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కొడంగల్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కళాశాల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది వికారాబాద్ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెక్కం నిఖిల్ కుమార్ అధ్యక్షతన కళాశాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. కళాశాల కార్యదర్శిగా ప్రేమ్ (ద్వితీయ సంవత్సరం), బాలుర అధ్యక్షుడిగా లోకేష్, బాలికల అధ్యక్షురాలిగా డి. భవాని, బాలికల ఉపాధ్యక్షురాలిగా శైలజ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ వికారాబాద్ జిల్లా మరియు రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా హక్కుల పరిరక్షణ, కళాశాల అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ఏబీవీపీ విద్యార్థి నాయకులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు విద్యార్థులకు ఆదర్శం



**పరిగి, జూలై 06 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవిత చరిత్రను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. దేశాభివృద్ధికి యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిగి ఎస్సై మోహన్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర, సందీప్, బీజేపీ నాయకులు పెంటయ్య, ముకుంద నాగేశ్వర్, అనూష, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్.

**జయశంకర్ భూపాలపల్లి. :** స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ఓ సదయ్య, సూపర్ వైజర్ జితేందర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, ?కలెక్టర్ రాహుల్ శర్మకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పోలింగ్ కేంద్రం 79 లో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంగం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటరు పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు వంటి వివరాలను పకడ్బందీగా సేకరిస్తున్నారని ప్రజలు సహకరించాలని సూచించారు. ?ఈ ఎన్యూమరేషన్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు